## బోరంచ పోచమ్మకు పూజులు



పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**మనూర్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో పాదయాత్ర ఘనంగా జరగాలని, పాదయాత్ర విజయవంతం కావాలని కాంక్షిస్తూ మాజీ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ సూచనల మేరకు సోమవారం మండలంలోని బోరంచ గ్రామంలో కొలువున్న నల్ల పోచమ్మ తల్లికి కాంగ్రెస్ నాయకుఉలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నియోజకవర్గంలోని శంకరం పేటలో రాహుల్ గాంధీ జోడో పాదయాత్ర జయవంతం కావాలని అమ్మవారిని వేడుకున్నట్లు కాంగ్రెస్ నాయకులు సూచించారు. పూజా కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాస్‌రావు పాటిల్, నాయకులు నారాయణ, నాగయ్య తదితరులు పాల్గొని జోడో యాత్రకు మండల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలాలని సూచించారు.




## బొల్లారంలో వల్లభాయ్ పటేల్ జయంతి



జయంతిని జరుపుకుంటున్న మహిళల దృశ్యం

**జిన్నారం, అక్టోబరు 31, ప్రభాతవార్త:** బొల్లారం మున్సిపల్ పరిధిలో సోమవారం స్వాతంత్ర్య సమర మోధులు, నవభారత నిర్మాణ రూపకర్త ఉక్కు మనిషి భరత రత్న గ్రహీత సర్దార్ వల్లభా య్ పటేల్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. వల్లబాయ్ పటేల్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. బొల్లారం మున్సిపల్ మహిళా మోర్చ అధ్యక్షురాలు డి స్రవంతి ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమంలో మహిళా ప్రధాన కార్యదర్శి బి సరతి, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

## వల్లభాయ్ పటేల్‌ది పోరాటమే ఊపిరిగా సాగిన ప్రస్థానం : ఎస్పీ

**మెదక్ , అక్టోబర్31 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం కార్యక్రమాన్ని, ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ నిర్వహించి సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళులు అర్పించి, పోలీసు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్‌ది పోరాటమే ఊపిరిగా సాగిన ప్రస్థానమని, దేశ సమగ్రత కోసం శ్రమించిన ధీరత్వమని అన్నారు. అప్పుడే స్వాతంత్ర్యం వచ్చిన పసిగుడ్డు లాంటి దేశాన్ని ఒంటి చేత్తో ఏకం చేసి దేశ విభజనతో జాతి గుండెకు గాయమైనా వందలాది సంస్థలను ఒక్కటి చేసిన మహానీయుడికి ఘన నివాళులని అన్నారు. యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబంగా జీవిస్తూ జాతి సమైక్యతకు పునరంకితమై మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అవుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సీఐ నవీన్ బాబు, షీ టీం, భరోసా మహిళా ఎస్ఐ నాగరాణి, కమ్యూనికేషన్ ఎస్ఃః వెంకటేష్, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ సిబ్బది పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన స్కావెంజర్ బాల్ రాజు

### సమస్యలను పరిష్కరించాలని డిమాండ్



వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కిన స్కావెంజర్

**దుబ్బాక, అక్టోబర్ 31, ప్రభాత వార్త:** స్కావెంజర్ల సమస్యలను పరిష్కరించాలని వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహతా యత్నానికి పాల్పడిన సంఘటన దుబ్బాక పట్టణ పరిధిలోని సోమవారం చోటుచేసుకుంది. దుబ్బాక పట్టణానికి చెందిన బిల్ల బాల్ రాజు పట్టణంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్కావెంజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కరోనా సమయంలో స్కావెంజర్‌లను ప్రభుత్వం తొలగించిదని, నాటి నుండి నేటి వరకు సరైన ఉపాధి లేక కుటంబ పోషన భారంగా మారిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల నియమకం లేకపోవండంతో విద్యార్థులకు సరైన విద్యా అందడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్‌లు మరుగుదొడ్లను పరిశుభ్ర పరుచడంతో పాటుగా పాఠశాల తరగతి గదులనులు శుభ్ర పరచడం వంటి అనేక పనులు చేసేవారమన్నారు. స్కావెంజర్లను ప్రభుత్వం గుర్తించ నప్పటికి పాఠశాలలో పనిచేయ్యడం జరుగుతుందని, పాఠశాల ఉపాధ్యాయులు చెందాలు వేసుకుని మాకు వేతనాలు అందిస్తున్నారని తెలిపారు. స్కావెంజర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాని, మాకు ఉపాది కల్పించాలని డిమాండ్ చేశాడు. సంఘటన స్థలానికి ఎస్ఐ మహేందర్ చేరుకుని బాల్‌రాజుకు సమస్యలను అడిగి తెలుసున్నాడు. తమ సమస్యల సంబందిత అధికారుల దృష్టికి తీసుకుపోతానని తెలుపడంతో ట్యాంక్‌పై నుండి క్రిందికి దిగడం జరిగింది.

## పోలీస్ స్టేషన్ వద్ద ఉచిత వైద్య శిబిరం



పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**సంగారెడ్డి, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రేగోడ్‌లో సోమవారం నాడు పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. సంగారెడ్డిలోని ఎమ్మెన్నార్ కాలేజ్ వైద్య సిబ్బంది పాల్గొని రోగులకు ఉచితంగా బిపి షుగర్, కంటి పరీక్షలు, వివిధ వైద్య సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ డిఎస్పీ సైదులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరం ఆరోగ్యంగా ఉండడమే ఎంతో అదృష్టవంతం అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అంతకుముందు పోచారం గ్రామంలో గతంలో అమరుడైన పోలీస్ రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి గ్రామంలో అమరుడైన పోలీస్ రాములు పేరు మీద కాలనీకి పోలీస్ అమరవీరుడైన రాములు పేరు పెట్టారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం సిఐ జార్జ్, ఎస్ఐ సత్యనారాయణ, ఎస్ఐ మల్లయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ యాదగిరి, రేగోడ్ సర్పంచ్ నర్సింలు, టిఆర్ఎస్ పార్టీ రేగోడ్ గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, ఆయా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పోలీస్ యాక్టు అమలు

### -జిల్లా ఎస్పీ రమణకుమార్

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా నవంబరు 1వ తారీఖు నుంచి 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1961 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ యం రమణకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, పబ్లిక్ సమావేశాలు, సభలు నిర్వహించరాదని హెచ్చరించారు. పోలీసుల అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని ఎస్పీ రమణకుమార్ హెచ్చరించారు.

# శిక్షణలో క్షేత్రస్థాయి పర్యటనే కీలకం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శరత్, జిల్లా ఎస్పీ రమణ కుమార్, జెసి వీరారెడ్డి, హాజరైన ఆల్ ఇండియా ట్రైనీ అధికారులు

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులకు క్షేత్రస్థాయి అధ్యయనం అత్యంత ఉపయుక్తమవుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ అన్నారు. ఆలిండియా సర్వీసెస్ ట్రైనీ అధికారులు 19 మంది తమ శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయిలో వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలుతీరు పరిశీలన కోసం సోమవారం సంగారెడ్డి జిల్లాకు వచ్చారు. ట్రైనీ అధికారులు కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్, ఎస్పీ రమణ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ట్రైనీ అధికారులతో కూడిన బృందం నేటి (సోమవారం) నుండి నవంబర్ 5 వరకు జిల్లాలో క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తారని తెలిపారు. 19 మంది అధికారులను నాలుగు బృందాలుగా చేసి ఒక్కో బృందానికి క్షేత్రస్థాయి అధ్యయనానికి ఒక్కో గ్రామాన్ని కేటాయించారు. ఈ సందర్భంగా వారితో సమావేశమైన కలెక్టర్, ఎస్పీ జిల్లా స్థితిగతులు, భౌగోళిక పరిస్థితులు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, శాంతి భద్రతల పరిరక్షణకు చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల సందర్శన ముమ్ముందు వారికి పాలనపై పట్టు నిస్తుందని, అన్ని విషయాలపై అవగాహన కలుగుతుందని అన్నారు. పాలనలో తమైదన ముంద్ర చూపించాలంటే తప్పనిసరిగా శిక్షణలో అధికారులు అనేక అంశాలు నేర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. క్షేత్ర పరిధి పర్యటనతో ప్రజల జీవన విధానం, ఆర్థిక స్థితిగతులు, తదితర ఎన్నో అంశాలు తెలుస్తాయని అన్నారు. ప్రజల అవసరాలు, చేయాల్సిన పనులు స్పష్టంగా ఆగుపడతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పాఠశాలల్లో అన్ని వసతుల కల్పన కోసం ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. జిల్లా ఎస్పీ రమణ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని విధాల శాంతిభద్రతలు పటిష్టంగా అమలు జరుగుతున్నాయని, మహిళల రక్షణకోసం షీ టీమ్స్ పనిచేస్తున్నాయని, నూతన టెక్నాలజీ వినియోగిస్తూ నేరాలను అరికట్టడంలో ముందున్నామని తెలిపారు. పోలీసులు ప్రజలతో మమేకమై పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, అదనపు ఎస్పీ, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్‌డిఓ ఏపీ డీలు సూర్యారావు, జయదేవ్, ఆల్ ఇండియా ట్రైనీ అధికారులు పాల్గొన్నారు.

## పోడు రైతులకు న్యాయం జరిగే వరకు

# పోరాటం చేస్తాం

### టిపిసిసి డెలిగేట్స్, ఆవుల రాజిరెడ్డి, ఆంజనేయులు గౌడ్

**కౌడిపల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** పేద గిరిజన దళిత పోడు రైతు లకు అన్యాయం చేస్తే కాంగ్రెస్‌పార్టీ చూస్తూ ఊరుకోదని వారి న్యా యం చేసేంతవరకు పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని టిపిసిసి డెలిగేట్స్ ఆవుల రాజిరెడ్డి, రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, టిపిసిసి సభ్యులు సోమన్న గారి రవీందర్‌రెడ్డిలు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం కౌడిపల్లిలోగల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో ఎఫ్ఆర్‌వో ఎల్లయ్యతో దేవులపల్లి రైతు మెగావత్ రామ్ సింగ్ పోడు రైతు గురించి చర్చింది ప్రభుత్వం విడుదల చేసిన కాపీలో పేరున్న రైతులకు అన్యాయం చేయొద్దని సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల పరిధిలోని దేవులపల్లి గ్రామానికి చెందిన పోడు భూమి రైతు మెగావత్ రామ్‌సింగ్ పేరు పోడు రైతుల లిస్టులో ఉన్నప్పటికి ఫారెస్ట్ అధికారులు వేధించడం సరికాదన్నారు. ఈ వేధింపులు తట్టుకోలేకనే రామ్‌సింగ్ తల్లి విషం తాగి చావుబతుల మధ్య మెదక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిపోడు రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పోడుభూమి రైతులందరికీ పట్టా భూములుగా మార్చి పేద గిరిజన దళిత రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతామని వారు అన్నారు. అలాగే పొజిషన్లో ఉన్న వంశపారంపర్యంగా ఉన్న రైతులకు పక్కా పట్టాలు ఇస్తామని వారు హామీ ఇచ్చారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేకూర్చాలని లేదంటే నర్సాపూర్ వ్యాప్తంగా ధర్నాలు చేపట్టి పోడు భూమి రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాసరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దన్‌సింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాష, రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

### టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్



టిపిటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్

**సంగారెడ్డి , అక్టోబర్ 31, ప్రభాతవార్త:** టిపిటిఎఫ్ (తెలంగాణ ప్రోగ్రెసిస్ టీచర్స్ ఫెడరేషన్) సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం ఉపాధ్యాయ భవన్‌లో సోమవారం జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. గత ఏడేళ్లుగా విద్యారంగంలో పదోన్నతులు లేక, నాలుగేళ్లుగా బదిలీలు లేక అనేక పాఠశాలలు ఉపాధ్యాయుల కొరతతో విద్యా ప్రమాణాలు తగ్గుతున్నాయని అన్నారు. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగారం శ్రీనివాస్, అనుముల రాంచందర్‌లు మాట్లాడుతూ జిల్లాలో వర్క్ అడ్జస్ట్మెంట్ ప్రక్రియ సక్రమంగా జరగని కారణంగా అనేక పాఠశాలల్లో న్ని సబ్జెక్టులు బోధించటానికి ఉపాధ్యాయులు సరపడా లేని పరిస్థితి నెలకొందని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు మొదటి తేదీన జీతాలు చెల్లించాలని అన్నారు. 2004 సంవత్సరం కన్నా ముందు నియామక ప్రక్రియ పూర్తి చేసుకున్న డిఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు ఎం సంజీవయ్య, లక్ష్మయ్య యాదవ్, ఎం సోమశేఖర్, కె రాజారెడ్డి, పి సునీతాఖన్నా, పి భాస్కర్, జీవన్‌రావు, జిల్లా ఉపాధ్యాక్షులు ఎస్ జనార్ధన్‌రెడ్డి, బిచ్చయ్య, విజయభాస్కర్, పాండు, రంగారెడ్డి, కార్యదర్శులు ప్రశాంతి, జి మల్లికార్జున్, డి నర్సింలు, ఆర్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కనువిప్పు లఘుచిత్రానికి జిల్లా స్థాయి అవార్డు



దర్శకుడు బీరప్పకు అవార్డు అందజేస్తున్న అడిషనల్ డిసిప్పి

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 31 (ప్రభాతవార్త):** పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా జగదేవ్‌పూర్ మండల పరిధిలోని నబీనగర్ గ్రామానికి చెందిన బీరప్ప దర్శకత్వంలో స్థానిక ఎస్ఐ కృష్ణమూర్తి సహకారంతో కనువిప్పు అనే లఘుచిత్రాన్ని ఇటీవల రూపొందించగా అట్టి చిత్రానికి సిద్దిపేట జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు రావడంతో సోమవారం దర్శకుడు బీరప్పకు, అతని టీం సభ్యులకు సిద్దిపేటలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అడిషనల్ డిసిపి మహేందర్, అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ యాదమ్మలు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మూఢనమ్మకాలను పారద్రోలేందుకు కనువిప్పు లఘుచిత్రం ఎంతగానో ఉపయోగపడుతుందని, శాస్త్ర విజ్ఞానం పెరుగుతున్న సమయంలో ప్రజల్లో మార్పు తెచ్చేందుకు ఈ చిత్రం చిత్రీకరించినట్లు తెలిపారు. ఈ చిత్రంలో మూఢ నమ్మకాలతో కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర నటీనటులు దామోదర్, రామచంద్రం, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచి పై చర్యలు తీసుకోవాలి

### సర్పంచి కొడుకుదే పెత్తనం



చిన్నశంకరంపేటలో ఎంపీడీవో గణేష్‌రెడ్డి ఫిర్యాదు చేస్తున్న అంబాజీపేట గ్రామ వార్డు సభ్యులు

**చిన్నశంకరంపేట,అక్టోబర్ 30, ప్రభాతవార్త:** తమ గ్రామ సర్పంచి పారిశుద్ధ కార్మికులను, ట్రాక్టర్ను సైతం సోంత అవసరాలకు వాడుకుంటున్నారని మండల పరిధి అంబాజీపేట ఉప సర్పంచి మమత ఆరోపించారు. సోమవారం చిన్నశంకరంపేటలో ఆమె మాట్లాడుతూ గ్రామ సర్పంచి సాన సాయిలు పారిశుద్ధ కార్మికులను తన ఇంటి, వ్యవసాయ పనులకు వాడుకుంటున్నాడని, సర్పంచి కుమారుడు అన్ని ప్రభుత్వ కార్యక్రమాలలో కలుగజెసుకోని వార్డు సభ్యులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. కొన్ని రోజులుగా గ్రామంలో పనులు చేయకుండా డబ్బులను బ్యాంకు నుండి తీయడానికి తమను బెదిరిస్తున్నాడని ఉప సర్పంచి మమత ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామంలో సర్పంచి కుమారుడే అన్ని విధాలుగా గ్రామానికి తీవ్ర నష్టం చేస్తున్నాడని, అవినీతికి పాల్పడుతున్నారని ఆమె తెలిపారు. ఈ మేరకు వార్డు సభ్యులందరు సర్పంచి పై చర్యలు తిసుకోవాలని ఎంపీడీవో గణేష్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. సర్పంచిపై చర్యలు తీసుకోని పక్షంలో వార్డు సభ్యులందరం రాజీనామ పత్రాలను జిల్లా అధికారులకు అందిస్తామని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో ఉప సర్పంచి మమత, వార్డు సభ్యులు శ్యామల, ఆసియా బేగం, రాణి, లక్ష్మణ్, యాదగిరి, రమేష్, మల్లగౌడ్‌లు ఉన్నారు.

### అడిగితే బూతుల పూరాణమే..

గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులపై వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి గాని అడిగితే సర్పంచి కుమారుడు సాన రామక్రిష్ణ భూతుల పురాణాన్ని విప్పుతారని వారు తెలిపారు. నాలుగు సంవత్సరాలుగా పెరుకే సర్పంచి గాని అన్ని పనులలో తన కుమారుడే ఉంటారని అన్నారు. గ్రామ సభ నిర్వహిం చినప్పుడు కుటుంబసభ్యులే మాట్లాడుతారని,పనులు సరిగ్గా లేవని వారిని ప్రశ్నిస్తే ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోఅని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతారని వారు తెలిపారు.

## ప్రైవేట్ ఆసుపత్రిలో పసికందు మృతి

### ఆసుపత్రి ముందు అర్ధరాత్రి బంధువుల ఆందోళన

### -వైద్యురాలి నిర్లక్షమే కారణం

**గజ్వేల్, అక్టోబర్ 31 (ప్రభాతవార్త):** వైద్యురాలి నిర్లక్ష్యంతో ఓ పసికందు మృతిచెందిన సంఘటన గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. తూప్రాన్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన పాప సంధ్య పురిటినొప్పులు రావడంతో భర్త పాప శ్రీకాంత్ శనివారం సాయంత్రం గజ్వేల్ పట్టణంలోని లక్ష్మిశ్రీనివాస ఆసుపత్రిలో చేర్పించాడు. శని వారం సాయంత్రం సుఖ ప్రసవం కాగా ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. కాగా ఆసుపత్రిలో చిన్నారికి అందించాల్సిన వైద్య సేవలను వైద్యురాలికి బదులు నర్సులు అందించారు. దీనివల్లే తమ పాప చనిపోయిందని ఆరోపిస్తూ బంధువులు ఆసుపత్రి నిర్వాహకులను ఆదివారం అర్థరాత్రి నిలదీయడంతో పాటు నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు, పలువురు వైద్యులు అక్కడికి చేరుకొని వారికి నచ్చజెప్పి నష్టపరిహారం ఇప్పించడంతో వారు ఆందోళన విరమించి పాపను తీసుకొని వెళ్ళిపోయారు.

# దేశ సమగ్రత, ఐక్యతకు పాటుపడాలి : అదనపు కలెక్టర్



అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న వీరారెడ్డి

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించేలా ప్రతి ఒక్కరు పాటుపడాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి పేర్కొన్నారు. సోమవారం జాతీయ ఐక్యత దినోత్సవంను పురస్కరించుకుని కలెక్టర్ సమావేశ మందిరంలో దేశ ఐక్యత, సమగ్రత, బద్రతను కాపాడడానికి స్వయంగా అంకితమవుతానని, దేశ అంతర్గత భద్రతను పటిష్ట పరచటానికి స్వీయ తోడ్పాటు నందిస్తానని జిల్లా అధికారులు, ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఐతక్య దినోత్సవంగా ప్రతి ఏటా జరుపు కుంటున్నామని తెలిపారు. దేశప్రజలలో మనమంతా భారతయులమనే సమైన్య స్పూర్తిని నింపిన మహనీయుడని కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ ఆశయ సాధన దిశగా అందరం కృషి చేసి దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాధికారమణి పాల్గొన్నారు.

## పార్థు తాండ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

### సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై మోమెలు జారీ



పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంఈఓ శంకర్

**సంగారెడ్డి, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని ఆయా తాండలలో విద్యావ్యవస్థ గాడితప్పుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా మెజర్, మైనర్ నిర్మాణ పనులు జరుగు తుంది. అలాగే మండల పరిధిలోని బీంరా గ్రామపం చాయ తీలోని పార్థు తాండకు ఎంఈఓ శంకర్, సిఆర్‌పి జె రాజు లు ఆకస్మత్తుగా తనిఖీలు చేస్తూ ఇద్దరు ఉపాధ్యాయులకు ఒక ఉపాధ్యాయుడు మాత్రమే హాజరై, ఇంకొక ఉపాధ్యాయురాలు మంజుల గైర్హజరయ్యారు. ఎంఈఓ వివరణ కొరగా ఎలాంటి సెలవు పత్రాన్ని అందజేయకపోవడంతో ఆమెకు మోమె ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. అదే విధంగా మండల పరిధిలోని పాఠశాలలో ఉపాధ్యాయులు సరైన సమాయానికి రాకపోవడంతో విద్యార్థులు పాఠశాలకు గౌర్హజరు అవుతున్నారు. కొన్ని పాఠశాలలో షిప్టుల ప్రకారంగా విధులను నిర్వహిస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఈఓ, కాంప్లెక్స్ హెచ్‌ఎంను నిరంతరం తనిఖీ నిర్వహించకుండా, ఉపాధ్యాయులు తమ ఇష్టారాజ్యాంగా పాఠశాల పనివేళాలలో రాకుండా వారికి దొరికిన సమయంలోనే పాఠశాలకు వెళ్తున్నారని విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. కావున పై అధికారులు స్పందించి ఉపాధ్యాయులు సరైన సమయానికి వచ్చి విద్యార్థులకు సరైన బోదనను కల్పించాలని వారు ఆరోపిస్తున్నారు. సమయపరిపాలన పాటిం చని ఉపాధ్యాయులపై పై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఘనంగా వల్లభాయ్ పటేల్ జయంతి

**సంగారెడ్డి, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంటా గ్రామంలో సర్దార్ వల్లాబాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కానుకుంట ఉపసర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణాను రజాకర్ల నుంచి పోరాటం చేసి మనకు తెలంగాణా విమోచన దినోత్సవం ఏర్పాటుకి ఆయన చేసిన కృషిని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వల్లాబాట్ పటేల్ యొక్క సేవలకు గుర్తుగా కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేసి మహానీయులను గుర్తుచేసుకోవడం చాలా ఉత్తమమైందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. గ్రామ వార్డు సభ్యులు కమ్మరి వెంకటేష్, నిరుడి మల్లేష్, మన్నే ఈశ్వర్ తదితరులు పాలొన్నారు.



కానుకుంటాలో సర్దార్ వల్లబాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం


రాహుల్ గాంధీ బసచేసే స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ సైదులు

## రాహుల్ గాంధీ బస చేసే స్థలాన్ని పరిశీలించిన మెదక్ డీఎస్పీ సైదులు

**పెద్దశంకరంపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర నవంబర్ 6వ తేదీన పెద్దశంకరంపేట మండలంలోకి ప్రవేశిస్తుంది. ఈ క్రమంలో కమలాపూర్ వద్ద మధ్యాహ్నం ఆయన బస చేసే స్థలాన్ని మెదక్ డీఎస్పీ సైదులు సోమవారం పరిశీలించారు. ప్రధాన రహదారిగుండా భారత్ జోడో యాత్ర కొనసాగనున్న రూట్ మ్యాప్‌ను ఆయన ఈ సందర్భంగా పరిశీలించారు. రాహుల్ గాంధీ బస ఏర్పాట్లపై టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో అల్లాదుర్గం సీఐ జార్జ్, ఎస్ఐ బాలరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు సాగర్ షెట్కార్, జహంగీర్, భాను, విజయ్ ఉన్నారు.

## చరిత్ర సృష్టించనున్న రాహుల్‌గాంధీ జోడో యాత్ర

### టిపిసిసి ఉపాధ్యక్షుడు సురేష్ షెట్కార్


పాదయాత్రపై ప్రచాక కార్యక్రమంలో పాల్గొన్న సురేష్ షెట్కార్

**పెద్దశంకరంపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** దేశాన్ని ఏకం చేసేందుకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణలో చరిత్ర సృష్టిస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో జోడోయాత్రపై నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా ఈ యాత్ర సాగుతుందన్నారు. ఎవరైనా యాత్రలో పాల్గొనవచ్చని తెలిపారు. నవంబర్ 6వ తేదీన నారాయణఖేడ్ నియోజకవర్గంలోకి పెద్దశంకరంపేట మండల పరిధిలోని కోలపల్లి నుండి కల్హేర్ మండల పరిధిలోని మాసన్‌పల్లి మీదుగా ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రలో యువత పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కార్యకర్తలు, ప్రజలు ఈ యాత్రలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు శంకరయ్య స్వామి, కాంగ్రెస్ నాయకులు రాయిని మధుసూదన్, జనార్ధన్, జైహింద్‌రెడ్డి, గంగారెడ్డి, జైపాల్‌గౌడ్, మహిపాల్‌గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కవానికుంట సుందరీకరణ పనులు ప్రారంభం


పనులను పరిశీలిస్తున్న కల్లూరి హనుమంతరావు

**శివ్వంపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఏదుల్లాపూర్ గ్రామ శివారులో ఉన్న తుర్కవానికుంట పనులను దత్తత తీసుకున్న సేవాగళ్ ఫౌండేషన్ సంస్థ, ఏదుల్లాపూర్ సర్పంచి కల్లూరి కీర్తన హనుమంతరావు, సేవాగళ్ ఫౌండేషన్ ఇంజనీర్ వెంకటేష్, సంస్థ ఇంజనీర్ లావణ్యలు సోమవారం తుర్కవాని కుంటను సందర్శించి కట్ట సుందరీకరణ పనులను ప్రారంభించారు. సేవాగళ్ ఫౌండేషన్, స్థానిక గ్రామ పంచాయితీ పరస్పర సహకారంతో ఈ చెరువు కట్ట రోడ్డును ఇరువైపులా రాతి నిర్మాణ పనులను పర్యవేక్షించారు. అదేవిధంగా పాదచారుల చెరువు కట్టపై సులభంగా నడుచుకుంటూ వెళ్లేందుకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే కట్ట కింది భాగంలో ఆకుపచ్చ గడ్డితో పేర్చి కట్టను అధునాతనంగా తీర్చిదిద్దేందుకు పనులు మదలు పెట్టారు. ఈ సందర్భంగా కేహెచ్ఆర్ ట్రస్టు ఛైర్మన్ కల్లూరి హనుమంతరావు మాట్లాడుతూ తుర్కవాని కుంటను మినీ ట్యాంక్‌బండ్‌గా మారుస్తామన్నారు. భవిష్యత్తులో దీనిని ఒక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడం కోసం తన శక్తి మేరకు కృషి చేస్తానని కల్లూరి హనుమంతరావు అంటున్నారు.

## ఘనంగా కార్తీక మాసోత్సవాలు

**వెల్దుర్తి, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** కార్తీక మాసం పురస్కరించుకొని మొదటి సోమవారం కావడంతో పరిసర ప్రాంత భక్తులు మండలంలోని బస్వాపూర్ వద్ద వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తులు పాల్గొని శివలింగానికి అభిషేకాలు, అర్చనలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో వెలసిన స్వయంభువు శివలింగానికి భక్తులు మొక్కులు చెల్లించుకుంటే అనుకున్న పనులు అవుతాయనే నమ్మకంతో పరిసర ప్రాంత ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుండి భక్తుల పాల్గొని పూజలు నిర్వహిస్తుంటారు. ప్రతి సోమవారం భక్తులు పూజలు నిర్వహించడానికి ఆలయ కమిటీ సభ్యులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తుందని ఆలయ కమిటీ అధ్యక్షులు మల్లేశం తెలిపారు. వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగిన తమను సంప్రదించాలన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతందన్నారు.

## ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి :సిపిఎం డిమాండ్

**నర్సాపూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బిసి,మైనార్టీ విద్యార్థులకు 25 శాతం ఉచితంగా సీట్లు ఇవ్వాల్సి ఉండగా, నర్సాపూర్ ప్రైవైటు పాఠశాలలో అమలు కావడం లేదన్నారు.ఎన్ని బస్‌లుండాలి, ఫిట్‌నెస్, నంబర్ ప్లేట్స్ లేకుండా నడుపుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ఆయన ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని కడారి నాగరాజు హెచ్చరించారు.

## బివిఆర్ఐటి విద్యార్థులకు మంచి భవిష్యత్

### విష్ణు విద్యాసంస్థల చైర్మన్ విష్ణురాజు

**నర్సాపూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని విష్ణు విద్యాసంస్థల చైర్మన్ కె.వి.విష్ణురాజు పేర్కొన్నారు. నర్సాపూర్ సమీపంలోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులకు తల్లిదండ్రులకు సోమవారం పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విష్ణురాజు మాట్లాడుతూ మారుమూల ప్రాంత విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యంతో నర్సాపూర్‌లో బివిరాజు ఇంజనీరింగ్ కళాశాలను స్వర్గీయ బివిరాజు స్థాపించారన్నారు. అనంతరం కళాశాలలో టాపర్‌లుగా నిలిచిన విద్యార్థులకు ఆయన అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విష్ణు విద్యాసంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజ్‌గోపాల్, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మిప్రసాద్, మేనేజర్ బాపిరాజు, లెక్చరర్‌లు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విష్ణురాజు

# సర్దార్ వల్లబ్ బాయ్ పటేల్‌కు ఘన నివాళులు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు మరువలేనిదని ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సర్దార్ వల్లబాయ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్ధార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమూర్తి,రాజ్‌కుమార్, శ్రీకాంత్, వాని,రవి, చంద్రం, భూపాల్ పాల్గొన్నారు.

**ఐక్యభారతాన్ని నిర్మించిన ఘనత పటేల్‌దే...**

సోమవారం మండల కేంద్రంలోని సర్ధార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి బిజెపి పట్టణ అధ్యక్షుడు ఆకుల రాజు ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వతంత్ర్య భారతవనిని రూపశిల్పింగా, రైతుల అభ్యున్నతికి పాటుబడిన వ్యక్తిగా ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, 550 సంస్థానాలను విలీనం చేసి ఐక్య భారతాన్ని నిర్మించిన ఘనత పటేల్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సినియర్ నాయకులు మంగళి యాదగిరి, వనం నర్సింలు, నాయకులు స్వామి పాల్గొన్నారు.


చిన్నశంకరంపేటలో పటేల్ విగ్రహాని పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

**పటేల్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి...**

సర్ధార్ వల్లభాయ్ పటేల్ పోరాట స్పూర్తిని ఆదర్శంగా తిసుకోవాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం సర్ధార్ వల్లభాయ్ జయంతి సందర్భంగా మండల పరిధి శాలీపేట గ్రామంలో గ్రామ అధ్యక్షుడు నర్రా గణేష్ ఆధ్వర్యంలో వల్లబాయ్‌పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ సమగ్రతకు సర్ధార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారన్నారు. అనంతరం దేశ సమైక్యత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మూర్తి అశోక్, ఎల్లం, మహేష్, ఎరుకల ప్రవీణ్, ఆంజనేయులు, నగేష్, బాలేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


శాలీపేటలో పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బిజెపి నేతలు


చిన్నశంకరంపేటలో పటేల్‌కు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ కమిటీ

## ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా ఇమ్మడి శ్రీనివాస్‌గుప్త

**నర్సాపూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలో ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. సోమవారం నర్సాపూర్‌లోని రైస్‌మిల్ అసోసియేషన్ భవనంలో మెదక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బోర్లెపు శ్రీనివాస్‌గుప్త సమక్షంలో ఆర్యవైశ్య సమావేశంలో ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈమేరకు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఇమ్మడి శ్రీనివాస్‌గుప్త, ప్రధాన కార్యదర్శిగా జొన్నవాడ మల్లేషం గుప్త, కోశాధికారిగా ప్రొద్దుటూరి హరీష్‌గుప్త, ఉపాధ్యక్షులుగా సోలేటి చంద్రశేఖర్ గుప్త ఏకగ్రీవంగా ఎన్నిక కాగా గౌరవాధ్యక్షులుగా రేఖ వెంకటేశం గుప్త, నోముల శ్రీనివాస్ గుప్త లు ఎన్నికయ్యారు. నర్సాపూర్ ఆర్యవైశ్యుల సంఘం కార్యవర్గ కమిటీ తో పాటు కార్యవర్గ సభ్యులను కూడ ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా కొత్తగా ఎన్నికైన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇమ్మడి శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యల సాధనకోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈమేరకు ఈ పదవిని అప్పగించి నందులకు సరైన న్యాయం చేస్తానని పేర్కొంటు ఈ పదవిని కట్టబెట్టి నందులకు గాను ఆర్యవైశ్య సంఘం నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇందిరాగాంధీ సేవలు మరవలేనివి...

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చింతల యాదగిరి

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ రామాయంపేట పట్టణ అధ్యక్షుడు చింతల యాదగిరి అన్నారు. సోమవారం నాడు ఇందిరాగాంధీ 38వ వర్ధంతి సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ప్రధానమంత్రిగా భారతదేశానికి ఇందిరాగాంధీ ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, కౌన్సిలర్ బొర్ర అనిల్‌కుమార్, ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షుడు బైరం కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేశ్, ఉపాధ్యక్షుడు దండు శివ, బిసి సెల్ జిల్లా కార్యదర్శి విప్లవ్‌కుమార్, చాకలి వెంకటి (వైఎస్), యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మద్దూరి భానుచందర్, జిల్లా ఉపాధ్యక్షుడు మధుగౌడ్, బొట్ల బాబు, మర్కు సతీష్ సగర, శ్రీకాంత్, ఎర్రం సత్యం, కుంట రాకేష్, నేరు, భాస్కర్, సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.


ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు


సమస్యలను తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్మెన్ జితేందర్‌గౌడ్

## ప్రతి సోమవారం ఒక వార్డు పర్యటన...

### మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో సమస్యలు తీర్చేందుకు పాలకవర్గం వార్డుల్లో పర్యటించింది. సోమవారం నాడు మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులతోపాటు మున్సిపల్ అధికారులు పట్టణంలోని ఒకటవ వార్డు ఎస్‌సి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా జితేందర్‌గౌడ్ మాట్లాడుతూ పట్టణ ప్రజల సమస్యలు తీర్చేందుకుగాను తమ పాలకవర్గం వార్డుల పర్యటన చేస్తున్నట్లు తెలిపారు. ఇక నుండి ప్రతి సోమవారం ఒక వార్డు చొప్పున పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటామని, దశల వారిగా అట్టి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. అందులో బాగంగా ఈరోజు ఒకటవ వార్డులోని సమస్యలను తెలుసుకున్నామన్నారు. వార్డులో మంచినీటి సరఫరా,విద్యుత్‌దీపాలు, మురికి కాలువల పరిశుభ్రత లాంటి పనులు ఎస్సీ స్టాబ్‌కింద మంజూరైన నిధులతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం గురించి అవసరమున్న చోట్లను గుర్తించి నెలరోజుల లోపు పనులు మొదలు పెట్టడం జరుగుతుందన్నారు. విద్యుత్ దీపాల మరమత్తు పనులు మాత్రం వెంటనే ప్రారంభించడం జరుగుతుందన్నారు. కొత్తగా చేపట్టిన ఎస్‌సీ స్లాబ్ పనుల కింద టెండర్లు పూర్తి కావస్తున్న సందర్భంగా పనులను అతి త్వరలోనే ప్రారంభిస్తామని తెలపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, ఏఎంసీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి, పాక్స్ చైర్మెన్ బాదె చంద్రం, కౌన్సిలర్‌లు బొర్ర అనిల్‌కుమార్, సుందర్‌సింగ్, దేమె యాదగిరి, చిలుక గంగాధర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఏఈ సాయిరాంరెడ్డి, బిల్ కలెక్టర్ శ్రీధర్‌రెడ్డి, కాలేరు ప్రసాద్‌రావు, విద్యుత్ శాఖ ఏఈ పెంట్యానాయక్, నాయకులు చింతల యాదగిరి, దేవుని రాజు, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన సదస్సు

**మర్కుక్, అక్టోబర్ 31 (ప్రభాతవార్త):** పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని నర్సన్నపేటలో సర్పంచ్ మాధవిరాజిరెడ్డి ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పౌర హక్కులపై అందరూ అవగాహన కలిగివుండాలని సూచించారు. గ్రామాల్లో కులాలకతీతంగా సమానత్వంతో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ ఏఎస్ఐ, కార్యదర్శి శ్వేత, ఆర్ఐ నర్సింలు, ఉపసర్పంచ్ కృష్ణవేణిశ్రీశైలం, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.


నర్సన్నపేటలో పౌరహక్కులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : జడ్‌పిటిసి

**కొల్చారం, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** రైతుల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీటీసీ ముత్యంగారి మేఘమాల సంతోష్ అన్నారు. సోమవారం పోతంశెట్టిపల్లి, వసురాం తండా, దేవుని వెంకటాపూర్ గ్రామాల్లో ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులు గడ్డమీది నాగరాణి నర్సింహులు, మోతి పాండు, నెల్లి కిష్టయ్యతో కలిసి జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2060, బి గ్రేడ్‌కు క్వింటాల్‌కు రూ.2040 చెల్లిస్తుందన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మెన్ గల్వ ఇంద్రసేనారెడ్డి, ఎంపీటీసీ సాయిని భాగ్యలక్ష్మీ సిద్ధిరాములు, ఎంపీడీవో ప్రవీణ్, ఏడుపాయ డైరెక్టర్ కొమ్ముల యాదాగౌడ్, ఏపీఎం దైవ సుశీల్వ, ఉప సర్పంచి వినోద్‌నాయక్, ఐకేపీ సిబ్బంది యాదగిరి, నర్సింలు, వెంకటేష్ నాయక్, యశోద, మంజుల, సబిత, ఏఈవో వినతి భవాని, జగన్ నాయక్, కవిత, పాండు నాయక్, మోహన్, సాయిని సిద్ధిరాములు రైతులు తదితరులు పాల్గొన్నారు.


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**చెరువులో చేపపిల్లలను వదిలిన జడ్పీటీసీ...**

**కొల్చారం, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** మత్స్యకారుల అభివృద్ధికి చేపల పెంపకం ఎంతో తోడ్పడుతుందని జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలోని పెద్దచెరువులో మత్స్య శాఖ ఆధ్వర్యంలో బొచ్చ, రవ్వ, మిర్గం రకాలకు చెందిన 1,91,700 చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ హాజరై స్థానిక నాయకులతో కలిసి చెరువులో చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, మత్స్యశాఖ ఫీల్డ్ అసిస్టెంట్ భరత్, మత్స్యకారులు నవాజ్, లక్ష్మయ్య, సత్యం, కిషన్, బాలయ్య పాల్గొన్నారు.

**కొంగోడ్‌లో...**

మండలపరిధిలోని కొంగోడ్ గ్రామంలోని చెరువులో సోమవారం చేప పిల్లలను సర్పంచి మంజుల సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ ఉదయ వేమారెడ్డి చేతుల మీదుగా వదిలారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కృపాకర్‌రెడ్డి, మత్స్యశాఖ అధ్యక్షులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## ఇందిరా గాంధీకి ఘన నివాళులు

**కొల్చారం, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో బస్‌స్టాప్ ఆవరణలో సోమవారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దర్జి రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దర్జి రాజు మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దర్జి రాజు, మాజీ అధ్యక్షులు పుల్లబోయిన దుర్గేష్, శ్రీకాంత్, చందు, నరేష్, విఠల్, దుర్గేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరాగాంధీ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశంగౌడ్


పిహెచ్‌సిలో రోగులకు పండ్లను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కొల్చారం, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ అన్నారు. సోమవారం కొల్చారంలో ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని నాగులగారి మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రమేష్ నాయక్‌తో కలిసి రోగులకు పండ్లు, బిస్కెట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పట్లోరి అనిల్ కుమార్, గంగసాని మహేశ్వర్‌రెడ్డి, గోవర్ధన్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారెల్ల అనిల్‌కుమార్, పైతర సర్పంచి వెల్మకన్నె సంతోష ఎల్లేశం, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, మైనార్టీ ఎస్సీ సెల్ నాయకులు సయ్యద్ అక్రమ్, సీనియర్ నాయకులు కోనాపూర్ దాసు, ఆగంగౌడ్, తుక్కాపూర్ రాములు, నర్సింలు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు సమీర్, ఆయుబ్, మండల సోషల్ మీడియా ఇంచార్జి ఆయిలి నవీన్, చౌరిగారి నర్సింలు, ఉపేందర్‌గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నర్సింహస్వామి ఆలయ వార్షికోత్సవాలు


చిన్నశంకరంపేటలో స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ షష్టిమ వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండురోజులపాటు నిర్వహించే ఈ మహోత్సవాలలో సోమవారం అగ్ని ప్రతిష్ట, గణపతి పూజ, యజ్ఞం, స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం తిలకించేందుకు మల్లుపల్లి, చందాపూర్, జంగరాయి గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హజరై మొక్కులను చెల్లించుకున్నారు. కార్యక్రమంలో రైబస కన్వీనర్ లక్ష్మారెడ్డి, సర్పంచి రాజిరెడ్డి, మాజీ సర్పంచికుమార్‌గౌడ్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి


ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న ఎంపిపి జ్యోతిసురేశ్ నాయక్ తదితరులు

**నర్సాపూర్, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** మాజీ ప్రదాని ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం ఎంపిపి జ్యోతిసురేశ్‌నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానిగా ఇందిరాగాంధీ సమాజానికి చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గుప్త, పార్టీ మండల అధ్యక్షులు మల్లేషం, పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నాయకులు రాధాకృష్ణాగౌడ్, సురేశ్‌నాయక్, మాజీ సర్పంచ్ అశోక్, శ్రీశైలంయాదవ్, దుర్గేష్, రశీద్, మల్లేష్‌యాదవ్, ఉదయ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో శనగ విత్తనాలు

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 31 (ప్రభాతవార్త):** రైతులు యాసంగి పంటలో భాగంగా సాగుచేసే శనగ విత్తనాలు జగదేవ్‌పూర్ మండలకేంద్రంలోని హనుమాన్ ఫర్టిలైజర్స్‌లో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి వసంతరావు పేర్కొన్నారు. కెజి విత్తనాలకు రూ.63, క్వింటాల్‌కు రూ.6,300, 25 కేజీల బస్తాకు రూ.1575 చెల్లించి విత్తనాలను పొందవచ్చన్నారు. ఆసక్తిగల రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకంతో విత్తనాలను పొందాలని సూచించారు.

## చేపల కోసం వేసిన వలలో చిక్కి యువకుడి మృతి

**మెదక్ రూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** చేపల కోసం వెళ్లి వలలో చిక్కి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పాతూర్ గ్రామంలో జరిగింది. మృతుడి బంధువులు, ఎస్ఐ మోహన్‌రెడ్డి కథనం ప్రకారం పాతూర్ గ్రామానికి చెందిన కట్లె రవి(35) కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆదివారం సాయంత్రం చేపల కోసం చెరువు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో ఉన్న వలలో చిక్కి మృతి చెందాడు. మృతుని వెంట సుంకరి ప్రభాకర్ చెరువు వద్దకు వెళ్లినా కొంచెం చీకటి కావడంతో టార్చ్‌లైట్ తెస్తానని ఇంటికివెళ్లాడు.ప్రభాకర్ టార్చ్‌లైట్ తెచ్చేలోపు మృతుడు కట్లె రవి అక్కడ కనిపించలేదు. ఎక్కడికైనా వెళ్లిఉంటారని భావించి ప్రభాకర్ తిరిగి ఇంటికి వెళ్లాడు. పొద్దున నీటిపై రవి మృతదేహం తేలడంతో పోలీసులు వచ్చి మృతదేహాన్ని బయటకు తీయించారు. మృతునికి భార్య కవిత, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



ఛట్ పూజల్లో పాల్గొన్న సునిత పాండురంగారెడ్డి

## ఛట్ పూజా కార్యక్రమానికి హాజరైన సునిత

**అమీన్‌పూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజ సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్దచెరువు కట్టపై సోమవారం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి సతీమణి సునిత పాండురంగారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సునిత పాండురంగారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో నివసిస్తున్న ఉత్త భారతీయులకు ఆమె ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మునుగోడులో కౌన్సిలర్ ప్రచారం



మునుగోడులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్

**జిన్నారం, అక్టోబరు 31, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా మునుగోడు శాసన సభ ఉప ఎన్నికలను పురస్కరించుకుని బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ విచంద్రారెడ్డి సోమవారం ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోని చౌటుప్పల్ మున్సి పాలిటీ పరిధిలోని 23వ వార్డు రాంనగర్‌లో ఇంటింటికి తిరిగి టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ఓట్లతో మద్దతు పలికి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ప్రజలకు చంద్రారెడ్డి వినతి చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి, ప్రజావాణి కార్యక్రమాన్ని, ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డిఆర్ఓ రాధికారమణితో కలిసి జిల్లా ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి దరకాస్తులను స్వీకరించారు. ఆయా ఆర్జీలను క్షణ్ణంగా పరిశీలించి వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. వివిధ సమస్యలపై 45 ఆర్జీలు వచ్చాయని, ఎక్కువగా పెన్షన్, భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయన్నారు. ఆర్జీదారుకు సంబంధిత సమస్య పరిష్కారం కానట్లయితే అధికారులు అందుకు గల కారణంను వివరించాలని, తమ పరిధిలో చేయగలిగినవి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శరత్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారరెడ్డి, డిఆర్ఓ రాధికా రమణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్జీదారులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లిత్తే చర్యలు : కలెక్టర్

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** అనుమతి లేని వాహనాలలో ప్రజా రవాణా చేయడం, పరిమితికి మించి ప్రయాణీకులను తీసువెళుతున్న వాహనదారులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో అక్రమ రవాణా అరికట్టడంపై ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనుమతి లేని ప్రైవేట్ వాహనాలలో ప్రయాణికులను చేరవేయొద్దని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణీకులను తీసుకెళ్లవద్దన్నారు. ఆయా విషయాలపై ప్రైవేటు వాహన యాజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రైవేటు వాహన యజమానులు అనదికారికంగా వాహనాలు నడపకుండా ప్రజారావాణా చేయకుండా చూడాల్సిన బాధ్యత పోలీస్, రవాణా శాఖలదని అన్నారు. బస్టాండ్‌కు 500 మీటర్ల దూరం వరకు ప్రైవేట్ వాహనాలతో ప్రయాణీకులను ఎక్కించుకోరాదని ప్రైవేట్ వాహనదారులకు తెలుపాలని చెప్పారు. అనుమతి పత్రాలు లేని వాహనాలు ఎక్కువగా తిరిగే రూట్లలో రవాణా, పోలీస్, ఆర్టీసీ శాఖల అధికారులు సంయుక్తగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఆర్టీసీ బస్సుల్లో సురక్షితంగా ప్రయాణించాలని, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి ప్రమాదాల బారిన పడవద్దని కలెక్టర్ హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రమణ కుమార్, అనదపు ఎస్పి ఉష విశ్వనాథ్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ శివలింగయ్య పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్రీయ ఎక్తా దివస్

**సంగారెడ్డి , అక్టోబర్ 31, ప్రభాతవార్త:** నేషన్ యూనిటీ డే (రాష్ట్రీయ ఎక్తా దివస్), ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని వ్యవసాయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల అయిన వ్యవసాయ ఇంజనీరింగ్ బీటెక్ విద్యార్థులు "2 కె రన్" ను సంగారెడ్డి ఐబి నుండి పాత బస్టండ్ వరకు వివిధ సామాజిక కార్యకర్తల సహాయంతో దిగ్విజయంగా నిర్వహించారు. కళాశాల పరిసర ప్రాంతాలలో క్లిన్, గ్రీన్ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టిజివో ప్రెసిడెంట్ డాక్టర్ డి వైద్యనాథ్, యువజన సంఘాల రాష్ట్ర నాయకులు, అడ్వకేట్ కూన వేణు, కార్పొరేటర్ కూన సతీష్ లు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రస్తుత పరిస్థితులలో చదువుతో పాటు జాతీయత భవన యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కె శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ ఐక్యతను సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషిని తెలియజేస్తే, కుల, మత, ప్రాంత బెదాలు లేకుండా అందరు ఐక్యమత్యంతో దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని తెలియజేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి రమేష్ మాట్లాడు తూ దేశాభివృద్ధిలో వ్యవసాయరంగం పాత్రను ఐకమత్యంతో పనిచేస్తే కలిగే లాభాలు కులంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, డాక్టర్ పద్మ, కళాశాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలింటర్స్ సుమారు 100 మంది పాల్గొని ఎక్తా దివస్ చేస్తూ జాతీయ ఐక్యతను చాటి చెప్పారు.

## నవంబర్ 9న సదరం శిబిరం

**సంగారెడ్డి , అక్టోబర్ 31, ప్రభాతవార్త:** నవంబర్ 9న సంగారెడ్డిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి)లో సదరం శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రిదేవి సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి నెల మూడవ మంగళవారం రోజ జరుగు సదరం శిబిరాన్ని నవంబర్ మాసంలో రెండవ బుధవారం నాడు నిర్వహించనున్నట్ల ఆమె తెలిపారు. సంబంధిత స్లాట్స్ నవంబర్ 1న కేటాయించడం జరగుతుందన్నారు. మీసేవా ద్వారా స్లాట్స్ బుక్ చేసుకోని సదరం శిబిరానికి హాజరు కావాలని ఆమె తెలిపారు.

# రాహుల్ గాంధీ జోడో యాత్రను విజయవంతం చేయాలి

### పీసీసీ సభ్యులు డాక్టరు పి.సంజీవరెడ్డి

**సంగారెడ్డి, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** తెలంగాణలో కొనసాగుతున్న రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యులు డాక్టరు పి.సం జీవరెడ్డి అన్నారు. సోమవారం నారాయణఖేడ్‌లోని స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే పి.కిష్టారెడ్డి నివాసంలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు డాక్టరు పి.సంజీవరెడ్డి మాట్లాడుతూ ఈనెల 6వ తేదిన నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పెద్దశంకరరంపేట మండలం కోలపల్లి నుంచి జోడో యాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఈ యాత్రకు కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకులు కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాలని అన్నారు. భారత్ జోడో యాత్ర లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం పాలనతీరుపై కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రతి ఇంటికి ఉద్యోగాలు వస్తాయని ప్రజలు ఆశించారు కాని నిర్సుతామే మిగిలిందన్నారు. కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహిస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. గతంలో డీఏపీ , యురియా ధరలు రూ.750 ఉంటే వాటి ధర ప్రస్తుతం రూ.1500 కేంద్ర ప్రభుత్వం పెంచి రైతుల నడ్డీ విరుస్తుందన్నారు. నిరుద్యోగుల కొరకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటి ఉసే లేదని గుర్తు చేశారు. బిహెచ్ఇఎల్, హెచ్ఎల్ తదితర పెద్ద పెద్ద కంపెనీలు ప్రైవేట్ పరం చేస్తున్న ఘనత కేంద్ర ప్రభుత్వానిదే అని అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాలొని రాహుల్ జోడో యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధానకార్యదర్ధి పి. చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.భోజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు దారం శంకర్‌సేట్, సద్దాం, అశోక్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పండరిరెడ్డి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

## సంగారెడ్డి మున్సిపల్‌లో నిధుల వినియోగం

### అధికారులను ప్రశ్నించిన సభ్యులు

**సంగారెడ్డి, అక్టోబరు 31 ,ప్రభాతవార్త:** సంగారెడ్డి మున్సిపాలిటిలో వివిద పద్దుల కింద అధికారులు వ్యయం చేస్తున్న తీరును పలువురు కౌన్సిలర్‌లు అధికారులను నిలదీశారు.సంగారెడ్డి మున్సిపల్ సమావేశం సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ఆధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాల్గోన్న కౌన్సిలర్ ఎం.నాగరాజు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చేపట్టిన పనులు,వాటికి అయిన వ్యయం గురించి సమావేంలో ప్రస్తావించారు. శానిటేషన్ పేరుతో మార్కెట్‌లో ఏక్కడలేని విధంగా కొబ్బరి నూనేకొనుగోలు చేయడానికి కిలోకు ఆరువందలు చెల్లిం చారని, బ్రాండ్ కంపెని కొబ్బరి నూనే, 350కి మించిలేదని,అయినా అధికారులు ప్రజాధనాన్ని ఇష్టానుసారంగా వ్యయం చేస్తూన్నారని ఆయన ఆరోపించారు. పన్నులు వసూలు చేయడానికి, ప్రచారం కోరకు ప్రైవేటు ఆటోలు ఉపయోగించి 89వేలు ఆదనంగా ఖర్చుచేశారని అన్నారు. ఒక్కరోజు ఆటో ఆద్దే 2800 వందలు ఇచ్చారని, ఇది న్యాయామా అంటూ అయన ప్రశ్నించారు. పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుండి కలెక్టరేట్ కార్యలయం వరకు ఎల్ఇడి బల్బులు వేశారని, అందుకు 5లక్షలు బిల్లులు చేశారని. ఇవి ఏలెక్కన సమంజసమని అన్నారు. మార్కెట్‌లో ఉన్న రేట్లకు, సరిచూసిన ఇవి ఏక్కువేనని అన్నారు. ఆజాదిక అమృత్ వహోత్సవ్ కోరకు ఇచ్చిన నిధులను, వజ్రోత్స వాలకు వినియోగించడం ఏమిటని ప్రశ్నించారు. మున్సిపల్ పరిధిలో 248మంది సిబ్బంది ఉన్నప్పటికి, వారిని సరైన విధంగా వినియోగించడంలేదని అన్నారు. సిబ్బంది ఎంత మంది ఉన్నారో మేము చూస్తామని, ఒకసారి అందరిని మాముందు ప్రదర్శింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. నవంబర్10న సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొబ్బరి నూనేను ప్రభుత్వం సూచించిన సంస్థనుండే కొనుగోలు చేస్తూన్నామని కమీషన్ చంద్రశేఖర్ బదిలిచ్చారు. ప్రభుత్వరేట్ల ప్రకారంమే ఎల్ఇడి బల్బుల బిల్లులు చేశామని ఏఇ బదులిచ్చారు. పేదల ఇండ్లను ఇష్ట నుసారంగా కూల్చుతున్నరని, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే జరిమానాలు వేయాలని, ఇలా కూలగోట్టటం, ఏమిటని 20వార్డు కౌన్సిలర్ ప్రశ్నించారు. నెలల తరబడి కార్యాలయం చుట్టు తిరిగినా అనుమతులు ఇవ్వడంలేదని ఆయన ఆరోపించారు.దరఖాస్తు చేసిన తర్వాత 21రోజులలో అనుమతులు అధికారులు ఇవ్వకుంటే, తదుపరి రోజు అనుమతులు లభించినట్టేనని కమీసన్ బదులిచ్చారు. పనులు చేసినప్పటికి సకాలంలో బిల్లులు చేయడంలేదని కౌన్సిలర్ మరో కౌన్సిలర్ ప్రశ్నించారు. చెత్తను ఆయ వార్డులలో నుండి తరలించడంలో అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలో శ్రద్ధ చూపడంలేదని, పలువురు సభ్యులు ఆరోపించారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోంగుల విజయలక్ష్మిరవి,వైస్ చైర్‌పర్సన్ లతావిజేందర్‌రెడ్డి, కమీషనర్ చంద్రశేఖర్, ఏఇ, ఆర్ఐ,వివిద విభాగాల అధికారులు, కౌన్సిలర్‌లు సోహెల్ , నగారాజు, రామప్ప, అశ్విన్, విష్ణు, శ్రీకాంత్, కొత్తపల్లి శ్రీకాంత్, రమేష్, రాజేందర్‌రెడ్డి, హఫేజ్ షఫీ, సమీ తదితరులు పాల్గోన్నారు.



సవవేశంలో ప్రశ్నిస్తున్న సభ్యులు

# కర్షకుల కంట కన్నీరు

### రాశి పత్తి విత్తనంతో నష్టపోయామంటున్న రైతులు

### వ్యవసాయాధికారిణికి వినతి

**వంగూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అధిక సాంద్రత పద్ధతిలో పత్తిని సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని, వ్యవసాయాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి రైతన్నలకు పంట సేద్యంపై అవగాహన కల్పించారు. రాశి 665 పత్తి రకం సాగు చేసినట్లు అయితే పంటను సాగు చేసేందుకు రూ.4వేలను అందించి రైతుకు మేలు చేస్తామని రాశి కంపెనీ వారు పత్తి విత్తనాలను రైతులకు అందించారు. కానీ నేటి వరకు రాశి పత్తి విత్తనాలు సాగు చేసిన రైతులకు ఎకరాలకు రూ.4వేలు అందిస్తామన్న మాట అమలుకు నోచుకోలేదు. సాగు చేసిన పత్తి రైతుల జాబితాను వ్యవసాయాధికారులు ప్రభుత్వానికి పంపించిన ఫలితం లేకపోయింది. దీనికి తోడు వంగూరు మండలంలో 160 ఎకరాల్లో రాశి పత్తి విత్తనాలను రైతులు సాగు చేశారు. వంగూరు, చౌదర్‌పల్లి, గాజర, తుమ్మలపల్లి గ్రామాల్లో రైతులు రాశి 665 రకం పత్తి విత్తనాలను సాగు చేసినప్పటికి ఒక్క గూడ కూడా పట్టకపోవడంతో రైతన్న చేసిన సేద్యం వృధా అయ్యిందని, రాశి కంపెనీ అందించిన 665 రకం పత్తి విత్తనాలతో సేద్యం చేస్తే నష్టాల పాలయ్యామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంతో చర్చలు నిర్వహించి రాశి కంపెనీ వారు 665 రకం పత్తి విత్తనాలను అందించిన పాపనికి రైతన్నలు సాగు చేయడంతో రాశి కంపెనీ వారు ఎకరానికి అందిస్తామన్న రూ.4వేలు ఇవ్వకపోగా సుమారు 2 నెలల పాటు చేసిన కష్టం వృధా కావడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయామని కన్నీరు మున్నీరుగా విలపించారు. సోమవారం వంగూరు మండలంలోని రాశి 665 రకం పత్తిని సాగు చేసిన రైతులు తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ ఏఓ తనూజరాజ్‌కు వినతి పత్రం అందించి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలన్నారు.



ఏఓ తనూజరాజ్‌కు వినతి పత్రం అందజేస్తున్న రైతులు



పరిశ్రమ గేటు ముందు ఆందోళన చేస్తున్న క్మాకులు

## హచరీస్ కార్మికుల ఆందోళన

**హత్నూర అక్టోబరు 31, ప్రభాతవార్త:** హత్నూర మండలం కోడిపాక గ్రామం పరిధిలోని డైమండ్ హచరీస్ పరిశ్రమలో తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ, పరిశ్రమ గేటె ఏదుట సోమవారం ధర్నా నిర్వహించి, నిరసన తెలిపారు. గత కొన్ని నెలలుగా తమ డిమాండ్లు నెరవేర్చాలని విన్నవించినప్పటికి పట్టించుకోకపోవడంతో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యాక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా పరిశ్రమ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి నాగరాజు మాట్లాడుతూ పరిశ్రమ యాజమాన్యం కావాలనే బోనస్ ఇవ్వడంలేదని, కనీస సౌకర్యాలు కల్పించడంలేదని అరోపించారు.పరిశ్రమలో కోడి మలవిసర్జన తీయాలన్న కనీసం గ్లౌజులు,గాంషూస్,మాస్కులు ఇవ్వకుండా కార్మికులతో పనిచేయిస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.క్యాజువల్ కార్మికులకు చట్టప్రకాచం వేతానాలు ఇవ్వడం లేదని అన్నారు. కార్యాక్రమంలో యూనియన్ నాయకులు ర మేష్, శకూర్ , లింగం, ఏల్లయ్య, రవి, బడేశా,శ్రీనివాస్‌గౌడ్,ప్రబాకర్, శంకర్, వెంకట్ తదితరులు పాల్గోన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**హత్నూర అక్టోబరు 31, ప్రభాతవార్త:** హత్నూర మండంలోని వివిద గ్రామాలలో ఐకెపి, పిఎసిఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కోనుగోలు కేంద్రాలను సోమవారం హత్నూర జడ్పీటిసి అంజేయులు, ఎంపిపి నర్సింలు, సర్పంచ్‌ల ఆద్వర్యంలో ప్రారంభించారు. పండించిన వరిధన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాలలో విక్రయించి, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతూ ధరలను పోందాలని వారు రైతులను కోరారు. ఆయా వరికొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేసిన దాన్యాన్ని తూకం వేసి ప్రారంభించారు.కార్యాక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సింహ్మరెడ్డి,రాంచెంద్రారెడ్డి, ఆశయ్య, వెంకటేశంగప్తా, వీరస్వామీగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, దుర్గారెడ్డి, బుచ్చిరెడ్డి, కృష్ణ,అజ్జు, అసీప్,కిషోర్,పండుగ రవి, దూడి పోచయ్య, ఆయా గ్రామాల్ల ప్రజాత్రినిదులు పాల్గోన్నారు.

## గీతమ్‌లో జాతీయ ఐక్యత దినోత్సవం

**పటాన్‌చెరువు, అక్టోబరు 31, ప్రభాతవార్త:** భాతర తొలి హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురష్కరించుకుని సోమవారం జాతీయ ఐక్యత దినోత్సవాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ఐక్యతా ర్యాలీని నిర్వహించారు. గీతంలోని గాంధీ విగ్రహం నుంచి విద్యార్థులు ప్రారంభమైన ర్యాలీ గీతం ప్రాంగణాన్ని చుట్టివచ్చారు. దేశ ఐక్యతను పెంపొందించడం, భారత దేశ చరిత్రను సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి పట్ల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి (యూనిట్-2) డాక్టర్ బిజయ కేతన్ సాహు వివరించారు.

## పాఠశాలకు ఫర్నిచర్ అందజేసిన రాజు



పాఠశాలకు ఫర్నిచర్ అందచేస్తున్న రాజు

**జిన్నారం, అక్టోబరు 31, ప్రభాతవార్త:** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ స్కూల్‌కు పివిఎన్ఎన్ రాజు 2లక్షల రూపాయల విలువ చేసే ఫర్నిచర్‌ను సోమవారం అందచేశారు. మాజీ జడ్పీటిసి సభ్యులు కొలన్ బాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజా బాల్‌రెడ్డిలు పాఠశాలకు ఫర్నిచర్‌ను అందచేశారు. విద్యార్థుల సౌకర్యార్థం రాజు ఫర్నిచర్ అందచేయడం ఆనందంగా ఉందని వారు రాజును అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి బాలకృష్ణ, కౌన్సిలర్ బీరప్ప యాదవ్, చిన్ని కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివక్షత లేని సమాజ నిర్మాణం

### -దళితుల ఆలయ ప్రవేశం

**వంగూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** ప్రజల్లో కుల మత తారతమ్యం లేకుండా మనుషులంతా సమానమేనని, ప్రతి ఒక్కరు స్నేహ పూర్వకంగా మెలిగి ప్రేమ, అప్యాయతలను పంచుకోవాలని తహసీల్దార్ రాజునాయక్ అన్నారు. సోమవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా వంగూరు మండలంలోని చాకలి గుడిసెల గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ రాజునాయక్, ఎఎస్ఐ అంజయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామంలో ఉన్న దళితులను ఆలయ ప్రవేశం చేయించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజునాయక్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఎక్కడ ఒక చోట కుల మత బేధాలు తలెత్తి ప్రజల మధ్యన బాగోద్వేగాలు చోటు చేసుకుంటున్నాయని, అలాంటి వాటిని నామరూపాలు లేకుండా చేసి ప్రజలంతా కలిసికట్టుగా ఉండే విధంగా చేయాలన్నారు. కులాలు, మతాల పేరిట ప్రజల్లో రెచ్చగొట్టే విధానాన్ని మానుకొని ప్రతి ఒక్కరు కలిసిమెలిసి జీవించి గ్రామాలను అభివృద్ధి పర్చుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డీటీ భీష్మనాయక్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులిజాల కృష్ణారెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నిరంజన్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు ఆంజనేయులు, మాల మహానాడు మండల అధ్యక్షులు విష్ణు, గాజర గ్రామ ఉప సర్పంచ్ సైదులు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు మల్లేష్, సర్పంచ్ పూజితరాజ్, ఉప సర్పంచ్ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.




ఆలయం ప్రవేశం చేస్తున్న దృశ్యం

## రాయికోడ్ తహసీల్దార్‌గా ప్రభులు

**సంగారెడ్డి, అక్టోబరు 31, ప్రభాతవార్త:** మండల తహసీల్దార్‌గా బి ప్రభులు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. వటపల్లి తహసీల్దార్‌తా విధులు నిర్వహించిన ప్రభులును ఉన్నతాధికారులు రాయికోడ్‌కు బదిలీ చేయడంతో సోమవారం మండలానికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రభులును ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. క్యార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నాగిశెట్టి, ఇందూర్ మాజీ సర్పంచ్ మాణిక్యం,జంబ్గి సర్పంచ్ పార్వతీ, నాయకులు శివకుమార్‌లు పాల్గొన్నారు.

## సందరంను సద్వినియోగం చేసుకోండి

**న్యాల్‌కల్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** ప్రతి మాసంలో మూడవ మంగళవారం నిర్వహించే సందరం శిబిరాన్ని నవంబర్ 2వ బుధవారం ఈ నెల 9వ తారీఖున నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ గాయత్రి దేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో జరిగే సదరం శిబిరంలో పరీక్షలు చేయించుకునే వారు ఈ నెల 1వ తేదీన మీ సేవా కేంద్రాల్లో స్లాట్స్‌లను బుక్ చేసుకోవాలని సూచించారు. స్లాట్ బుక్ చేసుకున్న వారు 2వ తేదీని సంగారెడ్డికి చేరుకుని క్యాంప్‌కు హాజరయ్యే అవకాశం ఉంటుందని, ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## వైభవంగా ఛట్ పూజలు.. పాల్గొన్న ఎమ్మెల్యే



ఛట్ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరువు, అక్టోబరు 31, ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన పటాన్‌చెరువులోని సాకి చెరువు కట్టపై ఛట్ పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఛట్ పూజా కార్యక్రమాల్లో పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాకి చెరువు కట్టపై పూజల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో ప్రజలు పూజా కార్యక్రమాలను పండగలా ఘనంగా ఆనందోత్సవాలతో చేసుకున్నారు. వచ్చే సంవత్సరం జరుపుకునే ఛట్ పూజలను సాకి చెరువు కట్టపై సూర్య భగవాన్ దేవాలయాన్ని నిర్మిస్తామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ప్రజలకు హామి చేశారు. కార్యక్రమంలో కార్పోరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, మార్కెట్ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ ఎంపిపి అధ్యక్షులు యాదగిరి యాదవ్, టిఆర్ఎస్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, ఆఫ్జల్, సందీప్ సింగ్, జై కిషన్‌లతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు సన్మానం



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**నాగల్‌గిద్ద, అక్టోబరు 31, ప్రభాతవార్త:** మండల తహసీల్దార్‌గా కిషన్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కోహీర్ మండలం నుంచి నాగల్‌గిద్ద మండలానికి ఉన్నతాధికారులు బదిలీ చేయడంతో సోమవారం నాగల్‌గిద్ద తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని పదవీ బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కిషన్‌ను నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో అంబేద్కర్ పూలే సేవా సమితి డివిజన్ నాయకులు నరసింహా, సమియోద్దిన్, దామరగిద్ద రేషన్ డీలర్ మల్లప్ప, నాయకులు గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 31,** ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను పురస్కరించుకుని సోమవారం జాతీయ ఐక్యత దినోత్సవాన్ని జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోఘనంగా జరుపుకున్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి జిల్లా ఎస్పీ యం రమణకుమార్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఉషా విశ్వనాథ్, యస్‌బి ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, డిపిఓ సూపరింటెండెంట్ వెంకటేశం, అశోక్, ఆర్ఐలు కృష్ణ, డానియెల్, యస్‌బి ఎస్ఐ యాదవరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## జహీరాబాద్ తహసీల్దార్‌గా స్వామి

**జహీరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** జహీరాబాద్ తహసీల్దార్‌గా జయ స్వామి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డి నుంచి జహీరాబాద్‌కు బదిలీ కావడంతో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జహీరాబాద్ తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించిన నాగేశ్వర్‌రావు నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండలానికి బదిలీ అయిన విషయం పాఠకులకు విధితమే. తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన జయ స్వామిని కార్యాలయం అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

## డంప్ చేసిన ఉసుక సీజ్

**కంది, అక్టోబరు 31, ప్రభాతవార్త:** మండలంలోని బ్యాతల్, ఎర్దనూర్, బేగంపేట గ్రామాల్లో అక్రమంగా డంప్ చేసిన ఇసుకును రెవిన్యూ అధికారులు సోమవారం సీజ్ చేశారు. తహసీల్దార్ విజయలక్ష్మి రాథోడ్ ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో ఇసుకును సీజ్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. సీజ్ చేసిన ఉసుకను ఈ నెల 1వ తేదీన ఉదయం 11 గంటలకు వేలం వేయనున్నట్లు వివరించారు.

## అంబేద్కర్ విగ్రహ తొలగింపు కేసు మానవ హక్కుల కమిషన్ లో..

**వనపర్తి టౌన్,అక్టోబర్ 31 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడాన్ని ఖండిస్తూ గత నెలలో మానవహక్కుల కమిషన్ లో స్థానిక మంత్రిపై మున్సిపల్ చైర్మెన్, ప్రభుత్వ అధికారుల పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని మానవహక్కుల కమిషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. సోమవారం రోజు మానవహక్కుల కమిషన్ , ప్రభుత్వం వారిని మానవ హక్కుల కమిషన్ కోర్టుకు హాజరై ప్రజా సంఘాలకు సమాధానం చెప్పవలసిందిగా, కోర్టులో ప్రభుత్వం వాదనలను వినిపించవలసినదిగా పిలిపించారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కార్యాలయం వారు సమాధానం చెప్పుటకు కాస్త సమయం ఇవ్వాలని వేడుకోవడం జరిగిందని, చట్టం నుండి ఎవరు తప్పించుకోలేరని బీఎస్పీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చిరంజీవి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, నాగరాజు, దళిత అభివృద్ధి సంఘం అధ్యక్షుడు డి.రవిప్రసాద్ లు పాల్గొన్నారు